# రెండోరోజు 'ఐసీఎంఆర్' పరీక్షలు

**స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి/జఫర్‌గఢ్/కొడకండ్ల:** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) ఆధ్వర్యంలో జిల్లాలో రెండోరోజు కరోనా పరీక్షల కోసం రక్త నమూనాలను సేకరించారు. ఒక్కో గ్రామం నుంచి 40 మంది చొప్పున 160 మంది నమూనాలను తీసుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, జఫర్‌గఢ్, కొడకండ్ల మండలాల్లో ఐసీఎంఆర్ బృందం శనివారం పర్యటించింది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ గ్రామంలో 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్తనమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఐసీఎంఆర్ శాస్త్రవేత్త ఎన్.ఆర్లప్ప, సీవీహెచ్‌ఓ డబ్ల్యుహెచ్‌ఓ కన్సల్టెంట్ డాక్టర్ శ్రావణ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని నాలుగు విభాగాలుగా చేపట్టి మొత్తం 40 మంది నుంచి రక్త నమూనాలను సేకరించినట్లు తెలిపారు. కరోనా వైరస్ వ్యాప్తి ఎలా ఉంది, ప్రజల ఇమ్యూనిటీ లెవల్స్ ఎలా ఉన్నాయి తెలుసుకునేందుకు సర్వే చేపటి రక్త నమూనాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ నిర్మలాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్‌రాము, తాటికొండ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కిరణ్, సూపర్‌వైజర్స్ జమాలుద్దీన్, రమణ, సీహెచ్‌ఓ సాంబయ్య, కిషన్‌రావు, వెంకటేశ్వర్లు, ఎంపీపీ కందుల రేఖ, సర్పంచ్ కందుల శ్రీలత, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**పాలకుర్తిలో..**

మంచుప్పుల గ్రామంలో ఐసీఎంఆర్ బృందం ఆధ్వర్యంలో రక్తనమూనాలు సేకరించారు. గ్రామంలో 40 మంది నుండి సేకరించిన రక్తనమూనాలు చెన్నై ల్యాబ్‌కు పంపించనున్నట్లు కేంద్ర బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బృందం సభ్యులు డాక్టర్ సంతోష్‌కుమార్, రామకృష్ణ, తహసీల్దార్ విజయభాస్కర్, ఎస్‌ఐ గండ్రాతి సతీష్, సర్పంచ్ బొమ్మగాని కొంరయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జఫర్‌గఢ్‌లో..**

జఫర్‌గఢ్, వడ్డెగూడెం గ్రామాల్లో రక్తనమూనాలను కేంద్ర బృందం సభ్యులు సేకరించారు. ఐసీఎంఆర్ బృందం సభ్యులైన సైంటిస్ట్ డాక్టర్ ముమ్మాడి మహేశ్‌కుమార్, టెక్నికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నివాసం ఉంటున్న 40 మంది నుంచి రక్తనమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజు, తహసీల్దార్ హమీద్, ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎస్సై కిషోర్, సర్పంచ్ నర్సింగరావు, సూపర్‌వైజర్ శాంతతో పాటు ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.



వడ్డెగూడెంలో రక్తనమూనాలను సేకరిస్తున్న కేంద్ర బృందం

**కొడకండ్లలో..**

ఐసీఎంఆర్ ఆధ్వర్యంలో సామూహిక సర్వే చేపడుతున్నట్లు రిసెర్చ్ టీం డాక్టర్లు సుబ్బారావు, శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండలంలోని లక్ష్మక్కపెల్లి గ్రామంలోకరోనా వైరస్ వ్యాప్తిపై విస్తృత సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాన్ని నాలుగు విభాగాలుగా విభజించి పది మంది చొప్పున 40 మంది రక్త నమూనాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ శీలా, వైద్యాధికారి అనూషరెడ్డి, వైద్య సిబ్బంది కల్యాణి, కవిత, రఘు, రమేష్, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సాక్షి Sun, 17 May 2020
https://epaper.sakshi.com/c/51963584